విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 27, మార్చి 2024

ఎన్నికల నియమావళి పాటించాలి

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ: ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ పాటించాలని ఎంపీడీవో రఘురాం తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే గ్రామాలలో రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు, పోస్టర్లు, స్టిక్కర్లు లేకుండా చేశామన్నారు.శిలాఫలకాలకు పేపర్లను అంటించామన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగులు, సిబ్బందికి ఎన్నికల నియమావళిపై అవగాహన కల్పించామన్నారు.వాలంటీర్లు ప్రచార కార్యక్రమంలో పాల్గొనరాదని సూచించినట్లు వెల్లడించారు. ఒకవేళ ఎవరైనా పాల్గొంటే వెంటనే విధుల నుండి తొలగిస్తామన్నారు. ఉద్యోగులు పాల్గొన్న శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. రాజకీయ పార్టీ ల నాయకులు ప్రచారం నిర్వహించుకోవాలంటే తప్పనిసరిగా రిటర్నింగ్ అధికారి అనుమతి పొందాలన్నారు.

కలియుగ దైవం సాక్షిగా ఇచ్చిన మాట వాస్తవం కాదా..!

విశాలాంధ్ర-బేతంచెర్ల: తమ ప్రభుత్వం అధికారం లోకి రాగానే నాకు మున్సిపల్ చైర్మన్ పదవి ఇస్తానని తిరుమలలోని కలియుగ దైవమైన వెంకటేశ్వర స్వామి సాక్షిగా ఇచ్చిన మాట వాస్తవం కాదా అని మాజీ ఎంపీటీసీ సభ్యుడు బుగ్గన ప్రభాకర్‌రెడ్డి గుర్తు చేశారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ సోదరుడైన ఆర్థికమంత్రి ఎప్పుడూ స్వార్థం కోసం మమ్మల్ని ఎదగనివ్వకుండా అడ్డుపడటమే కాక,నిత్యం అవమానాలకు గురిచేస్తున్నాడని బుగ్గన ప్రభాకర్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఆర్థిక మంత్రి బుగ్గన ఎప్పుడూ ఉన్నత పదవులు నిర్లక్ష్యరాసులకే కట్టబెడతారని, ఉన్న విద్యావంతులు వస్తే తమ బాగోతం బయటపడుతుందని ఆయన ధ్వజమెత్తారు.ప్రస్తుతం నాకు జరిగిన అన్యాయం కాకుండా గతంలో తన పిన్ని అయిన బుగ్గన ప్రసన్నలక్ష్మికి, ఇటీవల కాలంలో అనే రూబిన్ దళిత నాయకునికి కూడా తీవ్రఅన్యాయం చేశారని,ఆయనకు కల్లి బొల్లి మాటలు చెప్పి నమ్మిన వారిని నట్టేటముంచడం వెన్నతోపెట్టిన విద్య అంటూ మండి పడ్డారు. ఈసమావేశంలో మండల కన్వీనర్ ఎల్లా నాగయ్య, బుగ్గన ప్రసన్న లక్ష్మి, సీనియర్ నాయకులు పోలూరు రాఘవరెడ్డి, బుగ్గన ఆనంద్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ జాకీరుల్లాబేగ్, ఆకుమల్ల సుబ్బారెడ్డి, భీమారెడ్డి, కౌన్సిలర్ అంజి,పట్టణ ఎస్సి అధ్యక్షుడు గూటం శివ, తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు ఆర్థికసాయం

విశాలాంధ్ర -బనగానపల్లె: మండలం పరిధిలోని కైప గ్రామ శివారులో జరిగిన అగ్ని ప్రమాదంలో జొన్న చొప్ప వాములు పూర్తిగా దగ్ధమై తీవ్రంగా నష్టపోయిన రైతు తెలుగు మధుకు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు ఆర్థిక సాయం అందించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈనెల 13న కైపలో జరిగిన అగ్నిప్రమాదంలో మధుకు సంభందించిన గడ్డి వాములు పూర్తిగా దగ్ధమై దాదాపు రూ.15 లక్షల దాక నష్టం జరిగింది. అలాగే ఈ ప్రమాదంలో సుబ్బరాయుడు అనే మరో కూలికి సంబంధించిన మోటార్ సైకిల్ కూడా పూర్తిగా కాలిపోయింది. బాధిత రైతుల కు కొంతమేరకైనా ఊరట కల్పించాలనే సదుద్దేశ్యంతో టీడీపీ యువ నాయకుడు మొదుల్లా రఘునాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ నాయకులందరూ స్వచ్ఛందంగా చందాలు వేసుకుని బాధిత రైతు తెలుగు మధుకు రూ. 1.05 లక్షలు, మోటార్ సైకిలు కాలిపోయిన వ్యక్తి సుబ్బారాయుడుకు రూ. 23 వేలు మొత్తం 1.28 లక్షల ఆర్థిక సాయం అందించి వారి ఉదారతను చాటుకున్నారు.

ఎమ్మెల్యే శిల్పాకు ఊహించని షాక్

విశాలాంధ్ర-వెలుగోడు: శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పాచక్రపాణి రెడ్డికి వెలుగోడు మండలంలో మంగళవారం గట్టి ఎదురు దెబ్బ తగిలింది. ఆ పార్టీ మైనార్టీ నాయకుడు, స్వచ్ఛ ఆంధ్రారాష్ట్ర డైరెక్టర్ భర్త అమీర్‌అలీఖాన్, వెలుగోడు మోడల్ స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ సూర్య నారాయణ, గొల్ల ఆంజనేయులు, ఆధ్వర్యంలో వైసీపీకి చెందిన సద్దాం, బహదూర్, అలీ, నాసీర్, వాల్మీకి సనా, హరిల ఆధ్వర్యంలో 150 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వెలుగోడులోని దాసరిపేటలో శ్రీశైలం అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి బుడ్డా రాజశేఖర రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వీరికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. నియోజకవర్గ అభివృద్ధి, మైనార్టీల సంక్షేమం టీడీపీతోనే సాధ్యమని విశ్వసించి ఆపార్టీలో చేరినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

మెట్టుపల్లి వాలంటరీ తొలగింపు

విశాలాంధ్ర-అవుకు: మండలంలోని మెట్టుపల్లి గ్రామ సచివాలయ పరిధిలో గల కోనాపురం గ్రామానికి చెందిన చెన్నం శెట్టి నరేష్‌ను విధుల నుంచి తొలగించినట్లు మండల అభివృద్ధి అధికారి మల్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ లోక్ సభ మరియు ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నందున నిబంధనలకు విరుద్ధంగా గ్రామ వాలంటరీ నరేష్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నందున వెంటనే విధుల నుండి తొలగిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా మండలంలోని గ్రామ వాలంటరీలు ఎవరూ కూడా ఎన్నికల కార్యక్రమాలలో ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గాని పాల్గొన్నచో ఎన్నికల ప్రవర్తన నియమావళి అనుసరించి విధుల నుండి వెంటనే తొలగింపబడునని తెలిపారు.

వైసీపీని నమ్మే స్థితిలో ప్రజలు లేరు-మాండ్ర

విశాలాంధ్ర-నందికొట్కూరు : వైసీపీ పార్టీనీ నమ్మే స్థితిలో రాష్ట్ర ప్రజలు లేరని తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి అన్నారు. మంగళవారం నంది కొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని1 ,22 వార్డుల్లోని ఏబీఎంపాలెం కాలనీకి చెందిన సిరిగిరి కళాకర్, నిమ్మకాయల మోహన్, రాజు బొల్లెద్దుల రాజన్న, రగడ, ప్రమోద్, బొగ్గుల సత్యానందం,

మోహన్, ఆధ్వర్యంలో శంఖారావం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల పార్లమెంటు ఇన్చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి ఏబీమ్ కాలనీవాసులు భారీగా ఘన స్వాగతం పలికారు. అనంతరం టీడీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మా నిఫెస్టో, సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు తెలియజేయడం జరిగింది. రాబోయే స్థానిక ఎన్నికలలో వైసీపీకి బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే అభ్యర్థి జయసూర్య ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలు ప్రతిసామాజిక వర్గానికి అందేలా చూసేబాధ్యత చంద్రబాబు నాయుడుదేనాన్నారు. మేనిఫెస్టోలో మహిళలకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రావయ్య, వీరంప్రసాద్ రెడ్డి, సురేంద్ర నాథ్ రెడ్డి, కౌన్సిలర్ భాస్కర్ రెడ్డి, ముత్తు జావలి, లాయర్ జాకీర్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు జ్యోతి విద్యానికేతన్ స్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: జనవరి నెలలో రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ షూటింగ్ బాల్ పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు ఆపాఠశాల కరస్పాండెంట్ సవిత్నాథ్‌రెడ్డి తెలిపారు. ఈనెల 29 నుండి 31 వరకు ఢిల్లీలో జరిగే 42 సబ్ జూనియర్ నేషనల్ ఛాంపియన్షిప్ లో ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లుగా తెలిపారు. జాతీయస్థాయిలో కూడా మంచి ప్రతిభ కనబరిస్తారని బాలికల విభాగంలో 9వ తరగతి వర్ష, 8వ తరగతి యోషిత మరియు బాలుర విభాగంలో 8వ తరగతి కిరణ్ కుమార్ రెడ్డి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ సింధూరి తెలిపారు.ఎంపికైన విద్యార్థులకు వ్యాయామ ఉపాధ్యాయుడు పరమేష్‌రెడ్డి అభినందనలు తెలిపారు.

రెండు నెలలుగా జీతాల్లేక డ్వామా సిబ్బంది వెతలు

విశాలాంధ్ర - వెలుగోడు : జగనన్న ప్రభుత్వం సంక్షేమం దిశగా అడుగులు వేసింది.మాట తప్పం మడమ తిప్పం , 99 శాతం హామీలు నెరవేర్చమని గొప్పలు చెబుతున్న నాయకులు రాష్ట్రంలోని డ్వామా సిబ్బందికి 2 నెలలుగా వేతనాలు ఇవ్వక ఇబ్బందులకు గురిచేస్తుంది.డ్వామా సిబ్బంది కింద ఏ.పి.ఓ లు , ఫీల్డ్ అసిస్టెంట్ , టెక్నికల్ అసిస్టెంట్లు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 5 వేల నుంచి 6 వేల వరకు ఉంటారు. నంద్యాల , కర్నూలు ఉమ్మడి జిల్లాలో అయితే సుమారు 500 వరకు ఉండవచ్చు. వీరిలో పై స్థాయి నుంచి కింది స్థాయి ఉద్యోగులు ఉన్నారు. వీరిలో అధిక శాతం మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారే అధికంగా ఉంటారు. వీరిలో కొందరికి సగటు వేతనం చాలా తక్కువగా ఉంటుంది. అధిక ధరలతో సతమతమవుతున్న మధ్య తరగతి సిబ్బందికి వేతనాలు రాక పోతే వారి కష్టాలు వర్ణనాతీతం. ప్రభుత్వం వీరి కష్టాలు తీర్చాలన్న విషయాన్ని మరచిపోవడం శోచనీయం. సిబ్బంది వేతనాలు అందక చాలా ఇబ్బందులు పడుతున్నారు. వీరి ఇబ్బందులు తీర్చడానికి ప్రజా ప్రతినిధులు కానీ , ప్రభుత్వ సలహాదారు లు కానీ ఆలోచించక పోవడం బాధాకరం. ఇప్పటికయినా వీరి ఇబ్బందులు గమనించి తొందరగా వేతనాలు ఇవ్వాలని పలు సంఘాల నాయకులు కోరుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా డ్వామా పరిధిలో పనిచేస్తున్నటువంటి వేలాది మంది సిబ్బందికి రెండు నెలల జీతాలు ప్రభుత్వం చెల్లింపు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని , వేతనాలు విడుదల పట్ల అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారని ఏఐ టియుసి రాష్ట్ర కార్యదర్శి ఎం.రమేష్ బాబు పేర్కొన్నారు . వేసవికాలంలో అత్యధికంగా ప్రజలకు పని కల్పించే ఉపాధి అధికారుల , సిబ్బంది పట్ల నిర్లక్ష్యం తగదని అన్నారు. వేతనాలు వెంటనే విడుదల చేయకుంటే రాష్ట్ర వ్యాప్త ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

నందమూరి- వైయస్సార్ నగర్‌ల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర -నంద్యాల అర్బన్: పట్టణ సమీపంలోని నందమూరి నగర్, వైయస్సార్ నగర్ కాలనీలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్, డి.శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయ్, కోశాధికారి సురేష్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో పట్టణ సమితి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నందమూరి నగర్, వైయస్సార్ నగర్ ఏర్పడి దశాబ్దాలు గడుస్తున్న అక్కడ ప్రజలు ఒక మారుమూల ప్రాంతంలో నివసించే పరిస్థితి దాపురించిందని వారు విర్శించారు. కాలనీలలో ఎటువంటి మౌలిక వసతులు లేవు. వర్షాకాలం వచ్చిందంటే కొన్ని ప్రాంతాలలో సిసి రోడ్లు లేక వర్ష పు నీరు నిలువ ఉండి దోమలు వృద్ధి చెందుతుండడం వల్ల కాలనీ ప్రజలు విషరోగల భారిన పడి అనారోగ్యం పాలవుతున్నారని వారన్నరు. ముఖ్యంగా అధికారులు కాలనీలలో దృష్టి పెట్టకపోవడంతో ఆ ప్రాంతంలో దొంగలు పడి పలు సందర్భాలలో దోచుకోవడం జరుగుతుందని వారు ఆరోపించారు. అలాగే రాత్రివేళల్లో ఆకతాయిలు విచ్చలవిడిగా తిరుగుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని అందువల్ల సంబంధిత అధికారులు అయా కాలనీలలో నిఘా ఉంచి తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా నందమూరి నగర్,వైయస్ నగర్ లో ఇద్దరు కౌన్సిలర్లు ఉన్న ఎమ్మెల్యే ఉన్న ఆ ప్రాంతం అభివృద్ధికి నోచుకో లేదన్నారు. కాగా ఒక మారుమూల ప్రాంతంగానే ఉంది కనుక ఇప్పటికైనా ఆ ప్రాంతాల పైన దృష్టి పెట్టాలని కోరారు.

ఎన్నికల్లో మీడియా క్రియాశీలక పాత్ర పోషించాలి- జిల్లా కలెక్టర్, ఎంసీఎంసి చైర్మన్ డా.కె.శ్రీనివాసులు

విశాలాంధ్ర - నంద్యాల: భారత సార్వభౌమత్వానికి వ్యతిరేకంగా కాకుండా ప్రజాస్వామ్యంలోఎన్నికల సమగ్రతను, పారదర్శకత, జవాబుదారీతనాన్ని మెరుగుపరచడంలో మీడియా కీలక పాత్ర పోషించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.కె.శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఛాంబర్‌లో సాధారణ ఎన్నికల నేపథ్యంలో మీడియా పోషించాల్సిన పాత్ర, పెయిడ్ న్యూస్, పత్రికలలో ప్రకటనలు, స్థానిక కేబుల్ ప్రసారాల్లో రాజకీయ ప్రకటనలు తదితర అంశాలపై ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ప్రతినిధులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్‌రెడ్డి, జిల్లారెవెన్యూ అధికారి ఎ.పద్మజ, లీడ్‌డిస్ట్రిక్ట్ మేనేజర్ రవీంద్రకుమార్, ఎంసిఎంసి నోడల్ అధికారి సునిల్ కన్నా, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ, పార్లమెంట్ ఎన్నికల్లో పాత్రికేయులు ప్రజలకు సరైన సమాచారాన్ని అందించడంలో అత్యంత క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. ఎన్నికలలో వివిధ విభాగాల లాగానే మీడియా కూడా ఎన్నికల్లో ముఖ్య పాత్ర పోషిస్తుందని, ప్రజలు పారదర్శకంగా స్వేచ్ఛాయిత వాతావరణంలో ఓటు వేయ దానికి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సహకరించాలన్నారు. ఓవ్యక్తిని పొగుడుతూ ఒకే వార్త ఒకేలా అన్నిపత్రికల్లో ప్రచురితమైతే పెయిడ్ న్యూస్ కింద లెక్క కట్టి పోటీ చేసే అభ్యర్థి ఖాతాలో నమోదు చేస్తామన్నారు. అలాగే సంబంధిత పబ్లిషర్లకు కూడా నోటీసులు జారీ చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తననియమావళిలో భాగంగా కేబుల్ ఛానెళ్ల ద్వారా ప్రసారమయ్యే రాజకీయ ప్రచార ప్రకటన లకు ముందస్తు అనుమతి కచ్చితంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ సూచించిన ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్

అండ్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈకమిటీ ఎలక్ట్రానిక్ మీడియాలో రాజకీయ ప్రచార ప్రకటనలకు ముందస్తు అనుమతి ఇవ్వడంతో పాటు, చెల్లింపు వార్తలను (పెయిడ్ న్యూస్) ఈ కమిటీ పర్యవేక్షించి సంబంధిత అభ్యర్థి ఖాతాలో జమ చేయ డం జరుగుతుందన్నారు. పోలింగ్ రోజుకు 48గంటల ముందు పత్రికల్లో ప్రచురించే రాజకీయ ప్రకటనలకు ముందస్తు అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎలక్ట్రానిక్ మీడియాలో రాజకీయ ప్రచార ప్రకటనలకు ఇప్పటినుండే ఎంసీఎంసీ ద్వారా అనుమతులు పొంది ప్రసారాలు చేయాల్సి ఉంటుందన్నారు.

జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఫేక్‌న్యూస్‌లను కాకుండా సత్యమైన, వాస్తవిక దృష్టితో వార్తలు ప్రసారం అయ్యేలా మీడియా ముఖ్య భూమిక పోషించాలన్నారు. ఎన్నికలకు సంబం ధించిన అధికారిక సమాచారాన్ని జిల్లా ఎన్నికల మీడి యా కేంద్రం నుంచి ఐ అండ్ పిఆర్ ద్వారా ప్రింట్ అం డ్ ఎలక్ట్రానిక్ మీడియాకు తెలియజేస్తామన్నారు. ఎన్ని కల సమాచారాన్ని ప్రజలకు చేరవేయడం చైతన్య పరచడంలో పాత్రికేయులు సహకరించాలని కోరారు. రాజకీయ ప్రకటనలు, సోషల్ మీడియా ద్వారా, బల్క్ ఎస్ఎంఎస్లు, వాయిస్ మెసేజ్‌లు, సినిమా హాల్లో ప్రక టనలకు సంబంధించి ముందుగా ఎంసిఎంసి ద్వారా ధ్రువీకరణ అయిన తర్వాతనే తదుపరి చర్యలు గైకొనాలన్నారు.

ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నాం- జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - నంద్యాల: భారత ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తేదీ నుండి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించకుండ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఛాంబర్ లో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళిలో భాగంగా బహిరంగ ప్రదేశాల్లో గుర్తించిన 25,300 ఫోటోలు, పోస్టర్లు, ఫ్లెక్సీ బ్యానర్లను తొలగించడం జరిగిందన్నారు. అలాగే ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై ప్రచురితమైన ప్రతికూల వార్తలకు బాధ్యులను చేస్తూ సంబంధిత 40 మంది అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేశామన్నారు. రాజకీయ ప్రచారంలో పాల్గొన్న 12 మంది వాలంటీర్లను తొలగించడంతో పాటు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కూడ షోకాజ్ నోటీసులు ఇచ్చామన్నారు. అభ్యర్థుల ప్రచారానికి సంబంధించి వాహన అనుమతుల కోసం 123 దరఖాస్తులు వచ్చాయని అందులో 80 దరఖాస్తులకు వాహన అనుమతులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడక ముందు చేపట్టిన పనులు మాత్రం కొనసాగుతాయని కొత్త పనులు మాత్రం ఏవి మంజూరు చేయడం లేదన్నారు. సి విజిల్ ద్వారా 78 ఫిర్యాదులు అందాయని 100 నిమిషాల్లో సంబంధిత ఫిర్యాదులను పరిష్కరించడం జరిగిందన్నారు. ఎలాంటి ముందస్తు అనుమతి తీసుకోకుండా రాజకీయ పార్టీలు ప్రచారాన్ని కొనసాగిస్తే ఎంసిసి కింద చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలోని ఓ ప్రార్థన మందిరంలో రాజకీయ స్పీచ్ ఇచ్చినందులకు సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. త్రాగునీటి సమస్య తలెత్తిన 16 మండలాల్లో త్రాగునీటి ఇబ్బందులు తొలగించేందుకు తక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎప్పటికప్పుడు ఎన్నికల సమాచారం సేవల కోసం కలెక్టరేట్ లో జిల్లా స్థాయి కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. ఓటర్ హెల్ప్ లైన్ నెంబర్ : 1950 (టోల్ ఫ్రీ), కాల్ సెంటర్ నెంబర్లు 08514 - 293905, 08514 - 293906 సంప్రదించి ఎన్నికల సమాచారంతో పాటు తమ ఓటు వివరాలను తెలుసుకోవచ్చునని కలెక్టర్ తెలిపారు.

దళితులకు వెన్నుపోటు పొడుస్తున్న ఎమ్మెల్యే శిల్పా

విశాలాంధ్ర - వెలుగోడు : ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి తో పదేళ్ల రాజకీయం చేసినందుకు దళితులకు వెన్నుపోటు పొడిచారని మాజీ వార్డు కౌన్సిలర్, వైసీపీ జిల్లా కార్యదర్శి తిమోతి పేర్కొన్నారు. మండలంలోని వేల్పనూరులో మంగళవారం శ్రీశైలం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి బుడ్డా రాజ శేఖర్ రెడ్డిని కలిశారు. త్వరలో టిడిపి పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గంలో మాదిగలను శిల్పా ఆనగ తొక్కడం వల్లనే పార్టీ మారుతున్నట్లు తిమోతి అన్నారు.వార్డులో ఓటు హక్కు లేని వానికి వార్డు కౌన్సిలర్ అవకాశాలు ఇవ్వడం సిగ్గుచేటని అన్నారు. నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం మాజీ వార్డు కౌన్సిలర్ ప్రస్తుత వైసిపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉంటున్న తిమోతి ఆ పార్టీకి రాజీనామా చేసి టీడీపీలో చేరేందుకు వేల్పనూరు గ్రామంలో మాజీ ఎమ్మెల్యే బుడ్డాకు పూల పుష్పం ఇచ్చి గౌరవప్రదంగా పార్టీ విషయాలు చర్చించారు. రెండు రోజులలో తెలుగుదేశం పార్టీలో చేరికలు కొనసాగించేందుకు తిమోతి అనుచర వర్గాన్ని సిద్ధం చేసుకుంటున్నట్లు తెలిపారు. శ్రీశైలం నియోజకవర్గంలో ఎమ్మెల్యే శిల్ప చక్రపాణిరెడ్డి గెలుపు కోసం పనిచేసిన నాకు పార్టీలో ఎలాంటి గుర్తింపు ఇవ్వలేదు. ఆయన వెన్నంటిగా నడిచిన నాకు రాజకీయ భవిష్యత్తు లేకుండా చేశాడని విమర్శించారు. దళితులను నమ్మించి మోసం చేసిన ఘనత ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డికే దక్కిందని విమర్శించారు . టీడీపీ అభ్యర్థి బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించుకునేందుకు మాదిగల అందరిని ఏకం చేస్తూ జోరుగా తెలుగుదేశం పార్టీలో ప్రచారం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని వివరించారు.

మాండ్ర సమక్షంలో కార్పెంటర్లు టీడీపీలోకి

విశాలాంధ్ర-నందికొట్కూరు : మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో మాండ్ర స్వగృహం నందు నందికొట్కూరు పట్టణ కార్పెంటర్లు మంగళవారం నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇంచార్జ్ మాండ్ర శివా నందరెడ్డి ,నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్యల సమక్షంలో పట్టణ తెలుగుదేశం మైనార్టీ సీనియర్ నాయ కులు ఎస్ ఎండీ జమీల్ ,అయ్యన్న ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా మాండ్ర శివానందరెడ్డి వారికి టిడిపి కండువాలు కప్పి ఆహ్వానించడం జరిగింది. టీడీపీలో చేరిన వారు వేణు, ఆచారి, బ్రహ్మయ్య, పోతులూరి అయ్యా ఆచారి, ఏసేపు, బాషులు, వెంక టేష్, రవి,వినోద్,శుభాన్, మల్లి, దానయ్య, ధనుంజయ్య, శాలు,జాఫర్, వీరితోపాటు 20 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి,వలుచాని మహేశ్వర్ రెడ్డి, సతీష్,అప్సర్ బాబూసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులతో సీఎం ముఖాముఖి కార్యక్రమ ఏర్పాట్లపై స్థలం పరిశీలన

విశాలాంధ్ర-శిరివెళ్ల : ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రాజకీయ ప్రచారంలో భాగంగా మేమంతా సిద్ధం బస్ యాత్ర నిర్వహిస్తున్న విషయం విధితమే. ఈ నెల 28న ఆళ్లగడ్డ వైపు నుండి నంద్యాలకు వెళుతూ మార్గ మధ్యలో శిరివెళ్ల మండలంలోని యర్రగుంట్ల లేదా గోవిందపల్లి గ్రామాలలో రైతులతో సిఎం జగన్ మోహన్ రెడ్డి సమావేశమై ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైసీపీ నాయకులు తెలిపారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి ఇతర పోలీస్ నిఘా భద్రత దళాల ఉన్నతాధికారులు, స్థానిక సీఐ చంద్రబాబు, ఎస్సై సురేష్ యర్రగుంట్ల గ్రామంలో ఓస్థలాన్ని ఎంపిక చేసి భద్రతా పరమైన అంశాలను పరిశీలించారు. 27న బుధవారం ఆళ్లగడ్డ చేరుకొని అక్కడే రాత్రి బస చేసి అక్కడి నుండి నంద్యాలకు వెళ్ళుతూ మధ్యలో రైతులతో సమావేశమై వారి సమస్యలు వినే అవకాశం ఉందన్నారు. మంగళవారం ఉదయం గోవిందపల్లి, యర్రగుంట్ల గ్రామాల్లో స్థలాలు పరిశీలించారు.

సీఎం రాత్రి బస ఏర్పాట్లను పరిశీలించిన అధికారుల బృందం

ఆళ్లగడ్డ : నంద్యాల సిద్ధం సభలో పాల్గొనేందుకు వస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆళ్లగడ్డలో బుధవారం రాత్రి బస చేయ నున్నారు. ఆళ్లగడ్డ పట్టణశివారులోని శిల్పా వెంచర్లో సీఎం రాత్రిబసకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఏర్పాట్లను నంద్యాల జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు, ఎస్పీ రఘువీరారెడ్డిలు పరిశీలించారు. ఏర్పాట్లపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రెవెన్యూ, పోలీస్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ షేక్ షర్ఫుద్దీన్, ఆర్డీవో మల్లికార్జున్‌రెడ్డి, తహసీల్దార్ నజీర్ అహ్మద్, సీఐరమేష్ బాబు, ఎస్సై వెంకట్ రెడ్డి, ఎలక్ట్రికల్ ఏఈ హుస్సేన్ భాష తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సిద్ధం బస్సు యాత్రను విజయవంతం చేద్దాం..!

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : నంద్యాలలో ఈనెల 28న మేమంతా సిద్ధంపేరుతో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టబోయే జగనన్న 'సిద్ధం బస్సుయాత్ర'ను విజయవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ ప్రభుత్వ సలహాదారుడు గంగుల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్ర రెడ్డి, విజయ మిల్క్ డైరీ చైర్మన్ ఎస్వీ జగన్ మోహన్ రెడ్డి, ఎంపీపీ రాఘవేంద్రరెడ్డి, మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ రామలింగారెడ్డి, వైసీపీ నాయకులు భూమా కిషోర్‌రెడ్డి, భూమా వీరభద్రారెడ్డిలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఆళ్లగడ్డ పట్టణ, మండల నాయకులు, కార్యకర్తలు అందరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నంద్యాలలో సభను విజయవంతం చేసేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు.కార్యక్రమంలో ఓబులంపల్లి నాయకులు రాచంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, మార్కెట్‌యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కూలూరు నరసింహారెడ్డి, యాదవాడ నరసింహారెడ్డి, విజయ మిల్క్ డైరీ డైరెక్టర్ గంగుల విజయసింహారెడ్డి, రంగేశ్వర్ రెడ్డి, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బీసీ ఇందిరమ్మ

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల: మండలంలోని తిమ్మనాయునిపేటలో శ్రీకుంటేమ్మ దేవతమండలం సంప్రోక్షణపూజలో బీసీఇందిరమ్మ మంగళవారం పాల్గొన్నారు. కుంటెమ్మ దేవత ఆలయ విగ్రహ ప్రతిష్ఠ గావించి 41 రోజులు అయిన సందర్భంగా నిర్వహించిన మండలం సంప్రోక్షణ పూజల్లో పాల్గొని కుంటెమ్మ దేవతకు ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు గ్రామానికి చేరుకున్న ఆమెకు ఆపార్టీ మండల అధ్యక్షులు మూలే రామేశ్వర్‌రెడ్డి, ఐవి పకీరరెడ్డి, వి.ఆర్.లక్ష్మిరెడ్డి, శివరామిరెడ్డి, జయలక్ష్మిరెడ్డి, సర్పంచు చంద్రకళ, గోపాల్, బాలు, వెంకటేశ్వర్లు, సుబ్బరాయుడు తదితరులు ఘన స్వాగతం పలికారు. ప్రజలందరిని చల్లగా చూడాలని ఆయురారోగ్యాల అభివృద్ధి కలిగేలా కరుణించాలని గ్రామదేవతను ఆమె కోరుకున్నారు.

వైసీపీకి భారీ షాక్- మాజీ కౌన్సిలర్ టీడీపీలోకి

విశాలాంధ్ర-నంద్యాల: నంద్యాల మాజీ కౌన్సిలర్, వైసీపీ నాయకుడు నరహరి విశ్వనాథరెడ్డి నంద్యాల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తాను సొంత గూటికి చేరుకున్నట్లు నరహరి విశ్వనాథ రెడ్డి తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ఫరూక్‌ను ఎమ్మెల్యేగా, బైరెడ్డి శబరిని ఎంపీగా గెలిపించుకుంటామని పేర్కొన్నారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ

విశాలాంధ్ర-చాగలమర్రి: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా 40 వ జాతీయ రహదారిపై టోల్‌ప్లాజా వద్ద చెక్‌పోస్టు ఏర్పాటు చేశారు. ఈచెక్‌పోస్టు వద్ద చాగలమర్రి,శిరివెళ్ల ఎస్సైలు రమణయ్య, సురేష్ నాయుడుల ఆధ్వర్యంలోమంగళవారం ముమ్మరంగా వాహనాల తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమంగా రవాణా చేస్తున్న మద్యం, నగదు, వాటిపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. బిల్లులు లేకుండా విలువైన వస్తువులను తరలించరాదని అన్నారు. విలువైన వస్తువులకు రశీదు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఆధారాలు చూపితే పరిశీలించి నిబంధనల మేరకు పట్టుబడిన వాటిని అందిస్తామన్నారు.చెక్పోస్టు వద్ద రాత్రింబవళ్లు వాహనాల తనిఖీ నిర్వహించడం జరుగుతుందన్నారు.

శిల్పా కార్తీక్‌రెడ్డికి ఘనస్వాగతం

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్: పట్టణంలోని నంద్యాల టర్నింగ్ రైతుసేవా సంఘం కార్యాలయానికి వైసీపీ శ్రీశైలం నియోజకవర్గం వైసీపీ యువ నాయకులు శిల్పా కార్తీక్‌రెడ్డి రావడంతో ఆపార్టీ సీనియర్ నాయకులు మోమిన్ మునిర్‌భాష, రైతు సేవా సంఘం అధ్యక్షులు బైరాపురం రహం, ఆత్మకూరు రైతు భరోసా కమిటీ చైర్మన్ బైరాపురం మహబూబ్ బాషలు ఘనస్వాగతం పలికారు. వీరి వెంట ఎండి.షరీఫ్, టైగర్ బాబు,అన్వర్ , ముర్తుజా, రైతు సోదరులు ముసలముడకు నబీసా, రాజమద్, ఇబ్రహీం, షేక్ అబ్దుల్ రసూల్, సత్తార్ సాబ్,కృష్ణమూర్తి,మాబు, రాజమద్ రహీంలు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 27, మార్చి 2024

డ్రైనేజీలు పూడిస్తే కేసులు పెడతాం.!

విశాలాంధ్ర-పెద్దకడబూరు : మండల కేంద్రమైన పెద్దకడబూరులో వ్యక్తిగత మనస్పర్ధలతో ఇళ్ల ముందు ఉన్న డ్రైనేజీలను పూడ్చి వేస్తే కేసులను పెడతామని గ్రామ సర్పంచు రామాంజనేయులు హెచ్చరించారు.మంగళవారం ఆయన విలేక రుల తో మాట్లాడుతూ గ్రామంలోని కురువ కాలనీలో పంచాయతీ కట్టకు సమీపంలో మహాశివరాత్రి పండుగ ముందు పారిశుధ్య పనులు చేశామన్నా రు. అక్కడ ఎవరి ఇళ్ల ముందు వ్యక్తిగత మనస్పర్ధ లతో డ్రైనేజీలను మట్టితో పూడ్చుకొన్నారని, ఈ విషయంపై ఇళ్లయజమానులు పంచాయతీ తరుపున పలుమార్లు హెచ్చరిం చామని తెలిపారు.3 రోజుల్లోగా డ్రైనేజీలలో మట్టిని తొలగించాలని లేనిపక్షంలో పంచాయతీ తరుపున కేసులు నమోదు చేయిస్తామని సర్పంచు హెచ్చరించారు.

28న బార్ అసోషియోషన్ ఎన్నిక

విశాలాంధ్ర-కర్నూలు ఎడ్యుకేషన్ : కర్నూలు బార్ అసోసియేషన్ ఈనెల 28వ తారీఖున గురువారం నిర్వహిస్తున్నట్లు ఎన్నికల కమిషనర్ సి.ప్రభాకర్‌రెడ్డి, అసిస్టెంట్ ఆంజనేయులు, ఇందుమతిలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి న్యాయవాది ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు.ఉదయం 8నుంచి మధ్యాహ్నం 2 గంటల ఓటేవచ్చని, 3గంటలకు లెక్కింపు అనంతరం ఫలితాలు వెల్లడిస్తామన్నారు.కర్నూలు బార్‌అసోసియేషన్ న్యాయవాదులు విధిగా ఓటు వేయాలనే వారు సూచించారు.

వైసీపీలో మొదలైన అసమ్మతి రాగం
ఎమ్మెల్యే ఆగ్రహం-ప్రచారానికి దూరం



విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : కర్నూలు అసెంబ్లీలో వైసీపీలో అసమ్మతి పోరు అధికమైంది. 2019 ఎన్నికలలో ఇక్కడ ఎమ్మెల్యేగా బరిలో నిలిచిన హఫీజ్‌ఖాన్ విజయానికి మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి కృషిచేశారు. ఆ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి టీజీ భరత్‌పై హఫీజ్‌ఖాన్ స్వల్పఓట్ల తేడాతో విజయం సాధించారు. ఎన్నికల్లో విజయం సాధించిన తరువాత హఫీజ్‌ఖాన్ తన వర్గంను బలోపేతం చేసుకోవడానికి ప్రయత్నం చేశారు. దీంతో ఎస్వీ వర్గంకు, హఫీజ్‌ఖాన్ మధ్య అసమ్మతి పోరు మరింత పెరిగిపోయింది. ఇరువర్గాల వారు బాహాబాహి దిగి న సంఘటనలు కూడా లేకపోలేదు. 2024 ఎన్నికల్లో కర్నూలు సీటుపై అటు ఎస్వీ కుటుం బం, హఫీజ్‌ఖాన్‌లు కూడా పోటీ పడ్డారు. అధి ష్టానంమాత్రం ఐఏఎస్ అధికారి ఇంతియాజ్ అహ్మద్ కు అవకాశం కల్పించింది. దీంతో అటు ఎస్వీ, ఇటు సిట్టింగ్ ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ ఇరువురుకి కూడా అధిష్టానం మొండి చెయ్యి చూపినట్లయింది. ఇంతియాజ్ అహ్మద్‌ను గెలిపించే బాధ్యతను అధిష్టానంఎస్వీ, హఫీజ్‌ఖాన్‌ల బుజస్కందాలపై పెట్టింది. అయితే ఇంథియాజ్ అహ్మద్ విజయం సాధిస్తే కర్నూలులో తమకు ఎప్పటికీ అవకాశం రాదనేది ఇరు వర్గాల నాయకులు ఆందోళనలో ఉన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఇంథియాజ్‌కు ఇరువురు సహకరిస్తారా లేదా అనేది పలువురిలో ఉత్పన్నమైతున్న అనుమానం. తాజాగా సోమవారం సిట్టింగ్ ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ ప్రచారంలో తనకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని, ఎస్వీ మోహన్‌రెడ్డి ఉంటే చాలని అనుకుంటున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ తన చేతిలో ఉన్న మైక్‌ను, పేపర్‌లను నేలకేసి కొట్టి ఆగ్రహంతో అక్కడి నుండి వెళ్లిపోయినట్లు పుకార్లు వస్తున్నాయి. ఇంధియాజ్ అహ్మద్ తనను తన వర్గంను నిర్లక్ష్యం చేస్తున్నాడని ఎమ్మెల్యే అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల వైసీపీలో చేరిన మాజీ డీసీసీ అధ్యక్షులు అహ్మద్ అలీఖాన్ సీటు ఆశించి భంగపడ్డారు. మైనారిటీల ఓట్లు బ్యాంకు బలంగా ఉందని అదే వైసీపీ అభ్యర్థి విజయానికి దోహదపడుతుందని వైసీపీ అధిష్టానం ఆశించింది. అయితే పార్టీలో నాయకుల అనైక్యత, భవిష్యత్‌లో తమకు అవకాశం లేదని నేతలు ఆందోళనలో ఉన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో అభ్యర్థి విజయానికి వీరి అనైక్యత ఎటువంటి పరిస్థితులకు తీసుకు పోతుందో వేచి చూడాలి మరీ.!

డ్రగ్స్ ఆంధ్రగా మార్చిన ఘనత సీఎం దే

విశాలాంధ్ర- కల్లూరు : ఆంధ్ర రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అతని అనుచరులు కలిసి డ్రగ్స్ ఆంధ్రగా మార్చివేశారని నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కె.పార్వతమ్మ పేర్కొన్నారు. మంగళవారం ఆమె వీకర్ సెక్షన్ కాలనీని పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 16న కంటైనర్‌లో మాదక ద్రవ్యాలు సీబీఐ అధికారులు పట్టు కోవడంతో ఒక్కసారిగా వైసీపీ ప్రభుత్వ పెద్దలు ఉలిక్కిపడ్డాం న్నారు. వెంటనే విజయసాయిరెడ్డి ప్రెస్‌మీట్ పెట్టి ఆ మాదకద్రవ్యాలకు తమకు ఎలాంటి సంబంధం లేదని చెబుతూ వాటిని కూడా టీడీపీపైనే నెట్టే ప్రయత్నం చేయడం దారుణమన్నారు. మాదకద్రవ్యాలు దిగుమతి అయ్యే బ్రెజిల్ అధ్యక్షుడితో విజయసాయిరెడ్డికి వ్యాపార లావాదేవీలు ఉన్నాయని, గతంలో ఆయన చేసిన ట్వీట్లు చెబుతాయని తెలిపారు. కల్తీ మద్యం ఏరులై పారటం, కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడింది సరిపోక నేడు మాదకద్రవ్యాలు రవాణా చేసి యువతను బలి పశువులు చేయడమే గాక ప్రశ్నించే యువత గొంతు నొక్కాలని ఈవైసీపీ పెద్దలు ప్రయత్నం చేస్తున్నారని ఆమె విమర్శించారు.

బార్ అసోసియేషన్ సభ్యులకు ఘన సన్మానం

విశాలాంధ్ర-పత్తికొండ: నూతనంగా ,ఉపాధ్యక్షులు, కోశాధికారి పదవులకు ఎన్నికైన బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి.రంగస్వామి, ఉపాధ్యక్షులు జె. రవి కుమార్, కోశాధికారి బి. రాజశేఖర్ నాయుడులను ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో మంగళ వారం స్థానిక రీడింగ్‌రూమ్ ఆవరణంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే నియోజకవర్గ అధ్యక్షులు ఎం. సాల్‌రంగడు మాట్లాడుతూ జర్నలిస్టులుగా వివిధ పత్రికలలో పనిచేస్తూ, న్యాయవాద వృత్తిలో రాణిస్తూ పత్తికొండ బార్ అసోసియేషన్ అధ్యక్ష ఎంపిక కావడం ఎంతోహర్షించదగ్గ విషయం అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఓబులేసు, గౌరవ అధ్యక్షులు రంగన్న, నాయకులు నాగరాజు, మధుబాబు, చిన్న గిడ్డయ్య, లక్ష్మీనారాయణ, మంజునాథ్, వై. రంగన్న, షఫీ, నూర్, షేక్షా, గోపాలకృష్ణ తదితరులు ఉన్నారు.

ఏపీజీబీ బిజినెస్ కరస్పాండెంట్ పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర- ఆస్పరి : మండల పరిధిలోనే ముత్తుకూరు గ్రామంలో ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ కస్టమర్ సర్వీస్ సెంటర్ మసుగులో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న బీసీ పాయింట్ కరస్పాండెంట్ శివశంకర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రయ్య, సీపీఐ పట్టణ కార్యదర్శి కృష్ణమూర్తి, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రమేష్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు దగ్గర ఏపీజీబీ బ్యాంకు ఖాతాదారులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో బ్యాంకులు లేని చోట మరియు అండర్ బ్యాంక్డ్ ఏరియాల్లోని కస్టమర్‌లకు ఆర్థిక మరియు బ్యాంకింగ్ సేవలను విస్తరించేందుకు ఆయా బ్యాంకులు గ్రామాల్లో బీసీ పాయింట్లను నెలకొల్పడం జరిగిందన్నారు. అయితే ముత్తుకూరు గ్రామంలో బిజినెస్ కరస్పాండెంట్ గా పని చేస్తున్న శివశంకర్ రెడ్డి బ్యాంకు కస్టమర్ల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని మాయమాటలు చెప్పి వారి బ్యాంకు ఖాతాల్లో నిలువ ఉన్న సొమ్మును దోచుకుని అవినీతి అక్రమాలకు పాల్పడుతూ బ్యాంకులకు చెడ్డి పేరు తీసుకున్నారని ఆరోపించారు. ముత్తుకూరు గ్రామానికి చెందిన ఉప్పర చంద్ర తన అవసరం నిమిత్తం బిసి పాయింట్ కి వెళ్లి తన బ్యాంకు ఖాతా నుండి రూ.3000 డ్రా చేయమని అడగగా రెండుసార్లు తన ఫింగర్ ప్రింట్ ను పెట్టి రూ. 6000 డ్రా చేసుకునే రూ. 3000 మాత్రమే ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామంలో చదువురాని అమాయకులను ఆసరాగా చేసుకుని ఇలాంటి అవినీతి అక్రమాలు కోకోలోలకు పాల్పడ్డాడని విమర్శించారు. ముత్తుకూరు గ్రామంలో ఉన్న ఏపీజీబీ బ్యాంక్ ఖాతాదారుల క్రెడిట్, డిపాజిట్ వివరాలు సేకరించి బ్యాంక్ బీసీ పాయింట్ కరస్పాండెంట్ శివ శంకర్ రెడ్డి చేతిలో మోసపోయిన వారికి నగదు చెల్లించి న్యాయం చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున బ్యాంకు ఖాతాదారులను, రైతులు, యువతను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. అనంతరం బ్యాంకు మేనేజర్‌కు, అలాగే సీఐ హనుమంతప్పకు వేరువేరుగా వినతి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, ఏఐవైఎఫ్ నాయకులు హనుమంతప్ప, చంద్ర, రాఘవేంద్ర, బ్రహ్మయ్య, ఉరుకుందప్ప, శివ తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులు ట్రాఫిక్ విషయంలో సహకరించాలి

విశాలాంధ్ర-కర్నూలు జిల్లా పరిషత్ : నంద్యాల చెక్ పోస్ట్ టెలికం నగర్ దగ్గర కర్నూల్ మున్సిపల్ కార్పొరేషన్ వారు వాట ర్ పైపులైను మరమ్మత్తులు పనులు చేపట్టారని ట్రాఫిక్ ఎక్కువగా రద్దీ పెరిగిందని కర్నూల్ ట్రాఫిక్ సీఐ పి.గౌతమి మంగళ వారం విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ నేటి నుండి 27వ తేదీ వరకు పనులు కొనసాగుతున్నా యని కావున వాహనదారులు ప్రజలు గుర్తుంచుకొని కర్నూల్ ట్రాఫిక్ పోలీసు వారికి సహకరించవలసిందిగా ట్రాఫిక్ సీఐ పి.గౌతమి కోరారు.

కూటమిలో ఎమ్మెల్యే టికెట్‌పై రేగుతున్న దుమారం

విశాలాంధ్ర-ఆదోని రూరల్: ఎమ్మెల్యే టికెట్ కోసం టీడీపీ, బిజెపి,జనసేన పార్టీల కూటమితో నాయకులు దిగజారుడు రాజకీయాలకు తెరతీస్తున్నారు.వైసీపీ పార్టీ ఓటమే అజెండాగా మలుచుకుని టీడీపీ కూటమి ఏర్పాటు చేసుకోవడంతో సీట్ల పంపకాల్లో గందరగోళమే నెలకొంది. ఆదోని నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉన్నప్పటికీ 2014లో ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి చేతిలో అత్యధిక ఓట్లతో మీనాక్షి నాయుడు ఓటమిపాలైనప్పటికీ రాష్ట్రంలో టీడీపీ పార్టీ అధికారంలోకి వచ్చింది.టీడీపీ అధికారంలో ఉండడంతో మాజీ ఎమ్మెల్యే కొంక మీనాక్షి నాయుడు నియోజకవర్గ పార్టీ ఇన్చార్జిగా కొనసాగుతుండడంతో ఆయన అనుచరులు, సన్నిహితులు దందాలు,దౌర్జన్యాలతో ప్రజల్లో తీవ్రస్థాయిలో వ్యతిరేకత ఏర్పడడంతో 2019లో ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి చేతిలో అత్యధికఅధికమెజార్టీతో ఓటమిపాలయ్యారు. కూటమిలో భాగంగా ఆదోని నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్ బిజెపి పార్టీకి అధిష్టానం కేటాయించినప్పటికీ తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు మీనాక్షి నాయుడుకే దక్కాలని శతవిధాలుగా ప్రయత్నాలు కొనసాగిస్తు న్నారు. పొత్తులో భాగంగా అదృష్టవ శాత్తు బిజెపికి ఎమ్మెల్యే టికెట్ దక్కిందని భావించాల్సిన పరిస్థితుల్లో బిజెపి ముఖ్యనాయకుడు కునిగిరి నాగరాజు కాసుల కక్కుర్తి పడి వచ్చిన అవకాశాన్ని చేజారించుకోవడమే కాకుండా,టీడీపీ మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు 'మేనల్లుడు మారుతి నాయుడు'తో రూ.3 కోట్లకు ఎమ్మెల్యే టికెట్‌పై బేరమాడి 'మీనాక్షి నాయుడు,ఉమాపతి నాయుడు'కి రాయబారం పంపేందుకు ప్రయత్నాలు కొనసాగించారు.ఆదోని బిజెపి ఎమ్మెల్యే టికెట్ కునిగిరి వర్గానికి దక్కలేదని,బీసీ సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ పార్థసారథి వాల్మీకికి దక్కుతుందని తమకేంటి లాభం అనే దుర్బుద్ధితో టీడీపీ నాయకులతో కునిగిరి నాగరాజు బేరసారాలు కొనసాగించారు.ఆదోని బిజెపి ఎమ్మెల్యే టికెట్ వదులుకోవడానికి ఒప్పందం కుదిరితే,బిజెపి ఎమ్మెల్యే టికెట్ కోసం ఆలూరు నియోజకవర్గంలో ప్రయత్నాలు బలంగా చేస్తామని,ఈ విషయంపై బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి దృష్టికి తీసుకువెళ్లే సమస్యలు సద్దుమణిపే విషయన్ని నేను చూసుకుంటానని ఆడియో రికార్డింగ్ ద్వారా సీక్రెట్ విషయాలు బట్టబయలు అయ్యాయి.

ఒక బీసీ సామాజిక వర్గానికి టికెట్ కేటాయిస్తే భరించుకోలేని,జీర్ణించుకోలేని వ్యక్తులు వెన్నంటే ఉంటే ఎలా నమ్మాలో అంతుచిక్కని సందిగ్ధత నేటి రాజకీయ పరిస్థితుల్లో ఎదురవుతున్న ప్రధాన ఘట్టాలని చెప్పవచ్చు. సోషల్ మీడియాలో వైరల్ అయిన ఆడియో రికార్డింగ్ నియోజకవర్గ బిజెపి ముఖ్య నాయకుడు కునిగిరి నాగరాజు స్పందిస్తూ వైరలవుతున్న ఆడియో రికార్డింగ్ నాది కాదు, టీడీపీ మీనాక్షి నాయుడుకి టికెట్ దక్కలేదని దుర్బుద్ధితో తెలుగుదేశంపార్టీ నాయకులు నావాయిస్ మార్ఫింగ్ చేశారని, బీసీ నాయకులు రాజకీయంగా ఎదగరాదనే దురాలోచనకు టీడీపీ నాయకులు పూనుకున్నారని విమర్శిం చారు. వైరాలైన వాయిస్ మార్ఫింగ్‌పై న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు.

ముగిసిన కామన్న వేడుకలు

విశాలాంధ్ర-హొళగుంద : మండల కేంద్రమైన హొళగుందలో మంగళవారం కామన్న స్వామి వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి కామ న్న పండుగ సందర్భంగ యువకులు ఏడు రోజులపాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, వేషాలు, నృత్యాలు చేశారు. ప్రతి మన్మథులను పురవీధుల్లో ఊరేగింపు చేసి ఒకరికొకరు రంగులను చల్లుకొని హోలీ పండుగను ఘనంగా ఆచరించారు. ఎస్సై పెద్దయ్య నాయుడు, ఏఎస్సై శ్రీనివాసులుల ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. కామన్న వేషాలు ప్రజలకు ఎంతో ఆకట్టుకున్నాయి.

ప్రారంభమైన కాంగ్రెస్‌లోకి చేరికలు

విశాలాంధ్ర-పెద్దకడబూరు : మండల పరిధిలోని చిన్నకడబూరు గ్రామానికి చెందిన గొర్రెల అంజినయ్య, మొండి నరసయ్యల కుటుంబాలు మంగళవారం కాంగ్రెస్ పార్టీ మంత్రాలయ తాలూకా అధ్యక్షులు తిక్కన్న,మండల అధ్యక్షులు ఆనందరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీతోనే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి సాధ్యమని తాము కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు హనుమంతరెడ్డి, బారు సబ్బు అంజినయ్య తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం

విశాలాంధ్ర- తుగ్గలి: మండల పరిధిలోని రామలింగాయపల్లి గ్రామానికి చెందిన మోట తిరుపాలమ్మ (46) భర్త మోట తిమ్మప్ప నుండి 25 ఒరిజినల్ చాయిస్ కర్ణాటక టెట్రా మద్యం ప్యాకెట్లను సోమవారం స్వాధీనం చేసు కున్నట్లుజొన్నగిరి ఎస్సై రామాంజనేయులు తెలిపారు.ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రజల సమాచారం మేరకు దాడుల నిర్వహించగా నిందితుల నుండి కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకుని మద్యాన్ని సీజ్‌చేసి,నిందితులను రిమాండ్‌కు పంపించినట్లు ఎస్సై తెలిపారు. జొన్నగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా మద్యాన్ని అమ్మిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రామాంజనేయులు హెచ్చరించారు.

అభివృద్ధిని చూసి ఓటేయండి



విశాలాంధ్ర-కోసిగి : అభివృద్ధిని చూసి ఓటువేయాలని , వైసీపీ మండల ఇన్చార్జి మురళీ మోహన్‌రెడ్డి కోరారు. మంగళవారం జుమ్మలదిన్నె, గౌడగల్లు, వందగల్లు, నేలకోసిగి గ్రామాల్లో బాలనాగిరెడ్డి గెలుపు కోసం ఇంటింటా ప్రచారంలో పాల్గొన్నారు. మంత్రాలయం వైసీపీ అభ్యర్థి వై. బాలనాగిరెడ్డి గెలుపు కోసం అందరూ ఒక్కటై నాలుగోసారి గెలిపించుకుందామన్నారు. వైసీపీ ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి జరిగిందనీ ఓటర్లనుఅభ్యర్థించారు. ఉదయం ముందుగా కోసిగి శ్రీ రేణుకా యల్లమ్మ అవ్వ కు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం,జుమ్మలదిన్నె గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకొని ఇంటింటా ప్రచారం మొదలుపెట్టారు. వెళ్లిన ప్రతి గ్రామంలో ప్రజానీకం బ్రహ్మరథం పట్టారు.ప్రతి ఇంటికి వెళ్ళి సియం జగనన్న పాలన కొనసాగింపు కోసం ఎమ్మెల్యే అభ్యర్థి కి ఒక ఓటు,యంపీ అభ్యర్థి బివై రామయ్యకు మరో ఓటు ఫ్యాన్ గుర్తు మీద వేయాలని అవ్వతాతలను, అక్కచెల్లెమ్మలను,అన్న, తమ్ములను కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

లంకాయపల్లెలో హోరాహోరీగా బండలాగుడు పోటీలు

విశాలాంధ్ర-తుగ్గలి : మండల పరిధిలోని లంకాయపల్లె గ్రామంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో పెద్దమ్మవ్వ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు.28న వేద పండితుల ఆధ్వర్యంలో శ్రీపోతురాజు, సింహవాహనం,అమ్మవారి చరణ ద్వయం,శిఖర కలశం, శ్రీ పెద్దమ్మ దేవత యంత్ర విగ్రహ ప్రతిష్టలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ పెద్దమ్మ తల్లి ప్రతిష్ట సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో రాతిదూలం పోటీలను నిర్వహించారు.ఈ రాతి దూలం పోటీలను వైసీపీ నాయకులు అమర్నాథ్ రెడ్డి,కడమకుంట్ల సర్పంచ్ గౌరవ సలహాదారులు సీపీఐ మండల కార్యదర్శి సుల్తాన్, గ్రామ వైసీపీ నాయకులు హనుమంత్ రెడ్డి,శంకర్ రెడ్డి,అశోక్ రెడ్డి తదితరులు రాతి దూలం పోటీలను ప్రారంభించారు. హోరాహోరీగా జరిగిన రాతి దూలం పోటీలలో గెలుపొందిన విజేతలైన రంగనాయకులు, పి.ఆర్.పల్లె వృషభాలకు మొదటి బహుమతిగా వైసీపీ నాయకులు అమర్నాథ్ రెడ్డి 30 వేల రూపాయలు, లక్ష్మీరెడ్డి మరియు కృష్ణమూర్తిల వృషభాలకు రెండవ బహుమతి కడమకుంట్ల సర్పంచ్ గౌరవ సలహాదారులు సీపీఐ మండల కార్యదర్శి సుల్తాన్ 20 వేల రూపాయలు, వడ్డే రమేష్ బ్రదర్స్ మారెళ్ళ గ్రామం వృషభలకు మూడవ బహుమతి ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ మరియు రామాంజనేయులు 15 వేల రూపాయలు,షేక్ మున్నా మాల్యల గ్రామ వృషభలకు నాల్గవ బహుమతిగా లింగన్న 10వేల రూపాయలను గెలుపొందిన వృషభ యజమానులకు వారు అందజేశారు.ఈ రాతి దూలం పోటీలలో గ్రామ ప్రజలు మరియు రైతులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జొన్నగిరి పోలీసులు పట్టిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

గెలుపు కోసం బుట్టా రేణుక విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-ఎమ్మిగనూరు : స్థానిక 26వ వార్డు కౌన్సిలర్ నీలకంఠ ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలసి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక వీవర్స్ కాలనీలో పర్యటిస్తూ, వార్డు ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ఇంటింటికీ తిరుగుతూ విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతిఒక్కరికీ జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరును వార్డు ప్రజలను అడిగి తెలుసు కుంటుంటే వారు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. తిరిగి మళ్ళీ సీఎంగా జగన్మోహన్ రెడ్డిని చూడాలని, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా బుట్టా రేణుకను అత్యధిక మెజారిటీతో గెలిపించుకు నేందుకు ప్రజలందరూ మేము సిద్ధం అని అంటున్నాని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర శావ్ నెట్ కార్పొరేషన్ చైర్మన్ మాచని వెంకటేష్, పట్టణ అధ్యక్షులు బుట్టా రంగయ్య, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కర్నూలులో టీడీపీ బలోపేతం- ఎమ్మెల్యే అభ్యర్థి టి.జి.భరత్

విశాలాంధ్ర-కర్నూలు : కర్నూలు నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ పూర్తి స్థాయిలో బలోపేతం అవుతోందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ చెప్పారు. 42వ వార్డుకు చెందిన వైసీపీ నాయకులు ఫయాజ్, శేఖర్, రవి, మధు, మధు యాదవ్, ఇబ్రహీం, ఇస్మాయిల్, ఖాజా తదితరులు మౌర్య ఇన్‌లో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. టి.జి భరత్ వీరికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ ఈవార్డులో పార్టీని అంచెలంచెలుగా బలోపేతం చేస్తూ వచ్చామన్నారు.టీడీపీతోనే ప్రజలకు సరైన న్యాయం జరుగుతుందని అంతా గ్రహిస్తున్నట్లు చెప్పారు. నాయకులం దరూ రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం శ్రమించాలని ఆయన సూచించారు. కులం, మతం చూడకుండా స్థానికంగా ప్రజలకు సేవ చేస్తున్న తనను గెలిపించాలని కోరారు. భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వాలని, కర్నూల్లో తాను ఎమ్మెల్యే అవ్వాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలు, యువతకు పార్టీ సూపర్ 6 పథకాల మేనిఫెస్టోతో పాటు, తాను స్వయంగా రూపొందించిన 6 గ్యారెంటీల ద్వారా ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు.టీడీపీ రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ రజాక్, టిడిపి నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, జనసేన అసెంబ్లీ ఇంచార్జి అర్షద్, కార్పొరేటర్ కైపా పద్మలతా రెడ్డి, మోయిన్, వార్డు ఇంచార్జి వలి, హరి, తిమ్మారెడ్డి, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I Gondi Jyothi W/o Gondi Padma nabha iah Setty R/O 21/82-11, 2nd Road,SKD Colony, Adoni-518301, Kurnool District, Andhra Pradesh.Do here by declare that I have changed my name from Gondi Jyothi to G P Jyothi for all purposes.

CHANGE OF NAME

I Gondi Vinutha W/o Gondi Raghunath Setty R/O 21/95, 2nd Road,SKD Colony, Adoni-518301, Kurnool District, Andhra Pradesh. Do here by declare that I have changed my name from Gondi Vinutha to G R Vinutha for all purposes.

మహారాజశ్రీ కర్నూలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో

I.PNO.7/2023

ఏ.ఆనంద్‌కుమార్ @ ఆనంద్
S/O A.దేవదానం,కేబుల్
ఆపరేటర్ హెల్పర్
ఇంటి.నెంబర్ :40/184-A,
MRB ట్రేడర్స్ దగ్గర
బంగారు పేట, కర్నూలు. } **అర్జీదారు**

ఎదురి

డి.మురళి వగైరా -- రెస్పాండెంట్లు

6వ రెస్పాండెంటుకు నోటీసు

6వ మద్దమ్మ, భర్త లేట్ భాస్కర్, ఫైనాన్స్‌వ్యాపారం, ఇంటి. నెంబర్: 40/208, బంగారు పేట, కర్నూలు.

పై నంబరు I.P.లో అర్జీదారుఅయిన A.ఆనంద్‌కుమార్ @ ఆనంద్ అను నతడు తనను దివాళాదారుగా తీర్మానించమని కోరుతూ దివాళి అర్జీ దాఖలు చేసినాడు. ఇందులో 6వ రెస్పాడెంటు అయిన నీకు ఆక్షేపణ ఉన్నా 16-04-2024వ తేదీ పగలు10.30 గంటలకు పై కోర్టులో హాజరై తెలుపు కొనవలెను.లేనియడల నీపరోక్షమున విచారించి తీర్మానింపబడును.

కోర్టు ఉత్తర్వు మేరకు

M.వెంకటేశ్వర్లు
అర్జీదారు పరం అడ్వకేటు, కర్నూలు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు,బుధవారం 27, మార్చి 2024

బడుగులను బలి తీసుకోవడమేనా సామాజిక న్యాయమంటే జగన్‌రెడ్డి

విశాలాంధ్ర-నంద్యాల: జగన్‌రెడ్డి పాలనలో బడుగు, బలహీన వర్గాల ఆస్తులకు రక్షణ లేదన్న విషయం చేనేత కుటుంబ బలవంతపు మరణంతో మరోసారి రుజువైందన్నారు. చేనేత కుటుంబం బలవంతపు మరణానికి ఏం సమాధానం చెప్తావ్ జగన్ రెడ్డి ఇదేనా నువ్వు చెప్తున్న సామాజిక న్యాయమని నంద్యాల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ ప్రశ్నించారు ఈసందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సొంత జిల్లా కడపలో చేనేత కుటుంబం ఆత్మహత్యకు జగన్ రెడ్డిదే బాధ్యత అని వైసీపీ నేతల భూకబ్జాలకు నిండు కుటుంబం బలైందన్నారు. అలాగే రాజంపేట నియోజకవర్గం ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరంగ్రామానికి చెందిన పాలసుబ్బారావు, భార్య పద్మావతి, చిన్న కుమార్తె వినయా ఆత్మహత్యకు పాల్పడటం చాలా బాధాకరమన్నారు. నీ సొంత జిల్లాలోనే పేదల భూములు లాగేసుకుంటున్నారంటే ఇకరాష్ట్రంలో పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చన్నారు. వ్యవస్థలను చేతుల్లోకి తీసుకుని రికార్డులు తారుమారు చేస్తున్నారన్నారు. వైసీపీ నాయకుల వేధింపులను ఆకుటుంబం తట్టుకోలేక పోయిందని సొంత భూమిని కోల్పోయాం, ప్రభుత్వం న్యాయం చేయదనే ఆవేదనతో పాలసుబ్బారావు కుటుంబం ఆత్మహత్యకు పాల్పడిందని బడుగు, బలహీన వర్గాలంటే జగన్ రెడ్డికి చిన్నచూపన్నారు. వచ్చే ఎన్నికలలో బడుగు, బలహీన వర్గాలు జగన్ రెడ్డికి బుద్ధి చెప్పడం ఖాయమని, ఇకనైనా బీసీలపై దమనకాండ ఆపి నిందితులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వం యువత జీవితాలతో ఆడుకుంటుంది

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : వైసీపీ ప్రభుత్వం యువత జీవితాలతో ఆడుకుంటుందని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమా అఖిలప్రియ విమర్శించారు. మంగళవారం ఆమె తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలోని విశాఖ ఫోర్ట్ లో 25 వేల కిలోల కొకైన్, హెరాయిన్ వంటి మత్తు పదార్థాలు పట్టు పడడం జరిగిందన్నారు. యువతను డ్రగ్స్ కు అలవాటు చేసి ఎవరు చెడగొడుతున్నారని ఆమె ప్రశ్నించారు. బ్రెజిల్ నుండి కంటైనర్ ద్వారా విశాఖ పోర్టుకు రావడం వాటిని సిబిఐ గుర్తించడం జరిగిందన్నారు. కానీ వారి ప్రొసీడింగ్స్ కు కూడా లోకల్ గా ఉన్న ఫోర్ట్ అధికారులు, పోలీసు అధికారులు అడ్డుపడి జాప్యం జరిగేలా చేయడం జరిగిందని ఆరోపించారు. తల్లిదండ్రులు ప్రజలు ప్రతి ఒక్కరూ భయపడుతున్నారని గంజాయి మూలాలు మన రాష్ట్రంలో ఉండడం చాలా నీచమైన సంస్కృతి అన్నారు. గతంలో చంద్రబాబు హయాంలో రాష్ట్రం పరిశ్రమల స్థాపనలో అభివృద్ధిలో ఉపాధి పథకం టయప్ లో నెంబర్ వన్ గా ఉండేదని, ప్రస్తుతం వైకాపా పాలనలో డ్రగ్స్ సరఫరా చేసే విషయంలో నెంబర్ వన్ గా ఉండడం చాలా బాధాకరం అన్నారు. యువత డ్రగ్స్ తీసుకోవద్దని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎందుకు ప్రెస్ మీట్ లు పెట్టి చెప్పడం లేదని ఆమె ప్రశ్నించారు. ముఖ్యమంత్రి తీవ్రమైన చర్యలు తీసుకొని ఉంటే ఇలాంటివి జరిగేవి కాదన్నారు. ఆళ్లగడ్డ పట్టణంలో తాను టిడ్కో గృహాల వద్దకు ప్రచారానికి వెళ్లిన రాత్రి సమయంలో 15 సంవత్సరాలకు తక్కువ వయసు ఉన్న పిల్లలే మత్తుకు బానిసలు అయ్యారని తాను గమనించడం జరిగింది అన్నారు. ఎక్కడినుండో ఇక్కడికి మత్తు పదార్థాలు ఎలా వస్తున్నాయని ఆమె ఆరోపించారు. టిడ్కో గృహాలవాసులు నాకు సమస్యలు చెబుతుంటే చాలా బాగా వేసింది అన్నారు. పోలీసుల దృష్టికి విషయం తెలిపితే పట్టుబడిన వారికి కౌన్సిలింగ్ చేసి పంపిస్తున్నామని చెప్పడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఇంత పెద్ద ఎత్తున డ్రగ్స్ మాఫియా జరుగుతుంటే ముఖ్యమంత్రి జగన్కు తెలియదు అని అంటే ఎలా నమ్ముతారు అని అన్నారు. యువతను మత్తులో పెట్టి ప్రశ్నించే గొంతును నొక్కిపెట్టే కుట్ర జరుగుతుందనీ ఆమె విమర్శించారు. మత్తు పదార్థాలకు అలవాటు పడినవారు ఎలాంటి చర్యల కైనా పాల్పడే అవకాశం ఉందని ఆడపిల్లలు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆళ్లగడ్డకు మత్తు సంస్కృతి పాకడం బాధాకరమని మన పిల్లల కోసం తల్లిదండ్రులు జాగ్రత్త పడాలని, ఆలోచించాలని ఆమె హితవు పలికారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే గంజాయి రహిత రాష్ట్రంగా తీర్చి దిద్దుతామని అలాంటి చర్యలకు పాల్పడే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామని ఆమె హెచ్చరించారు. యువతను సరైన దారిలో పెట్టుకోవాలంటే సరియైన వ్యక్తికి ఓటు వేయాలని ఆమె తల్లిదండ్రులను కోరారు. ఈ సమావేశంలో చాగలమర్రి టిడిపి మండల కన్వీనర్ నరసింహారెడ్డి, ఆళ్ల నాగ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

హామీలను విస్మరించిన జగన్ పార్టీని ఎందుకు ఓడించాలి

విశాలాంధ్ర-బనగానపల్లె: తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రికేయుల సమావేశంలో బనగానపల్లె టీడీపీ అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ జగన్ రెడ్డికి ఎన్నికలకు ఓటు అడిగే అర్హత ఏముందని ఎన్నికల ప్రచారానికి బయలుదేరుతున్నాడు మద్య నిషేదం చేసి ఓటు అడుగుతానన్న హామీపై మాట తప్పి మడమ తిప్పాడు, నాసిరకం మద్యం పోసి 35 లక్షల మంది ఆరోగ్యాల్ని నాశనం చేశారు. కరెంటురేట్లు పూర్తిగా తగ్గిస్తానన్న హామీపై మాట తప్పి మడమ తిప్పాడు. కరెంటు రేట్లు 9 సార్లు పెంచి 64 వేల కోట్లు భారం మోపాడు. 2.30 లక్షల ఉద్యోగాల భర్తీపై మాట తప్పాడు- మెగా డిఎస్సీని దగా డిఎస్సీ చేశాడు. ప్రతి జనవరిలో జాబ్ క్యాలండర్ హామీకి విరుద్ధంగా జాబ్ లెస్ క్యాలెండర్. కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హెూదా తెచ్చి ఉద్యోగాల విప్లవం తెస్తానన్న హామీపై మడమ తిప్పాడు. కమీషన్ల కోసం పరిశ్రమలపై దాడులు చేసి పెట్టుబడులు పొరుగు రాష్ట్రాలకు తరిమేశాడు... నిరుద్యోగం పెంచాడు. ధరలు, పన్నులు, ఛార్జీలు, అప్పుల బాదుడుతో ఒక్కో కుటుంబంపై రూ.8 లక్షల భారం మోపారు. జగన్ పదిచ్చి వంద దోచుకొంటున్నాడు. డ్రైవర్కు రూ.10 వేలు ఇచ్చి పెట్రోల్, డీజిల్, పోలీస్ జరిమానాలు, గ్రీన్ టాక్స్, మద్యం రేట్లు పెంచి లక్ష కొట్టేస్తూ మోసం చేస్తున్నాడు. 25 క్షల ఇళ్ళ నిర్మాణంపై మాట తప్పాడు. అగ్గిపెట్టి ఇంటి నిర్మాణం పేరుతో పేదల్ని అప్పులపాలు చేశాడు. టిడ్కో ఇళ్ళను తాకట్టు పెట్టి రూ.10 వేల కోట్లు అప్పులు తెచ్చాడు. ఎన్ని లక్షలైనా అందర్ని చదివిస్తానన్న హామీపై మాట తప్పాడు. చంద్రన్న 16 లక్షల మందికి ఫీజు రీఎంబర్స్మెంట్ ఇవ్వగా దాన్ని జగన్ రెడ్డి 9 లక్షల మందికి కుదించాడు. అంగన్ వాడీలకు తెలంగాణా కంటే రూ.1000 ఎక్కువ ఇస్తా హామీపై మాట తప్పాడు. రైతు భరోసా రూ.13,500 ఇస్తానని దాన్ని రూ.7,500 లకే కుదించాడు. కౌలు రైతులందరికీ వడ్డీ లేకుండే రుణాలిస్తామన్న హామీపై మాట తప్పాడు. లీటరు పాలకు రూ.4 సబ్సిడీ ఇస్తానన్న హామీపై మాట తపాడు. ప్రాజెక్టులన్నీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తానన్న హామీపై మాట తప్పాడు. ఉద్యోగులకు సకాలంలో డి ఎ ఇస్తానన్న హామీపై మాట తప్పాడు. సి.పి.ఎస్ రద్దుపై మాట తప్పాడు. ఎంతమంది పిల్లలున్నా అమ్మ ఒడి ఇస్తానన్న హామీపై మాట తప్పాడు. అన్న క్యాంటీన్లు కొనసాగిస్తామన్న హామీపై మాట తప్పాడు. ఇమాం, మౌజంలకు నెలకు రూ.15 వేలు ఇస్తానన్న హామీపై మాట తప్పాడు. పాస్టర్లకు ఇళ్ళు కట్టిస్తామన్న హామీపై మాట తప్పాడు. అసైన్డ్ భూముల్ని పరిరక్షిస్తామని హామీ ఇచ్చి దానికి విరుద్ధంగా 14 లక్షల ఎకరాలు కబ్జా చేశారు. పండుగలకు బస్ ఛార్జీలు తగ్గిస్తామన్న హామీకి విరుద్ధంగా మూడు సార్లు పెంచారు. అన్న క్యాంటిన్లు, పండుగ కానుకలు, నిరుద్యోగ భృతి, విదేశీ విద్య, చంద్రన్న భీమా, రైతు రుణమాఫీ, అన్నదాత సుఖీభవ, పసుపు కుంకుమ, ఆదరణ లాంటి 100 చంద్రన్న సంక్షేమ పథకాలు రద్దు చేసిన జగన్ రెడ్డి. చెప్పిన ప్రతిమాట తప్పిన అసమర్ధుడు జగన్ ఇప్పుడు ఏ మొహం పెట్టుకొని ఎన్నికల ప్రచారానికి వస్తున్నాడు అని ప్రశ్నించారు బీసీ

అపస్మా డివిజన్ కమిటీ అధ్యక్షులుగా ఎంపిక పట్ల హర్షం

విశాలాంధ్ర - దేవనకొండ రూరల్ : మండల పరిధిలోని తెర్నేకల్‌కు చెందిన వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ యు. కోటేష్ అపస్మా పత్తికొండ డివిజన్ కమిటీ అధ్యక్షులుగా ఎంపిక కావడం పట్ల ఆగ్రామ మాజీ సర్పంచు రాజన్న, జడ్పీ హైస్కూల్ ఎస్ఎంసి కమిటీ అధ్యక్షులు చిన్న వెంకప్ప, గ్రామ పెద్ద సత్యరాజ్, గ్రామస్తులు మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా శ్రీ వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినందన సభలో పాఠశాల కరస్పాండెంట్ కోటేష్ కు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

బీసీవై పార్టీ బహిరంగ సభకు తరలిరండి

విశాలాంధ్ర- హెూళగుంద : ఆలూరులో జరిగే బీసీవై పార్టీ భారీ బహిరంగ సభకు ప్రజలు బిసివై పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున బీసీవై పార్టీ యువ నాయకుడు ఎల్లార్తి అర్జున్ మంగళవారం కోరారు. జాతీయ బీసీవై పార్టీ అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్ బహిరంగ సభకు హాజరవుతారన్నారు .ఆలూరు అసెంబ్లీ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని స్పష్టం చేశారు. బీసీవై పార్టీని యువకులు, రైతులు మహిళలు ప్రజలు ఆదరించాలని విజ్ఞప్తి చేశారు.

వైభవంగా శ్రీరంగనాథ స్వామి గజోత్సవం

విశాలాంధ్ర-తుగ్గలి: మద్దికేర మండల పరిధిలోని పెరవలిలో శ్రీ రంగనాథ స్వామి మహెూత్సవంలో భాగంగా మంగళవారం గజోత్సవం పూజ రాత్రి 9 గంటలకు నుండి నిర్వహించి స్వామివారు గజవాహన సేవ రాత్రి 1:00 నుండి ప్రారంభించారు. శ్రీ స్వామి వారిని పెరవలి పుర వీధుల్లో ఆలయ ఈ.ఓ చంద్రశేఖర్, ఆలయ చెర్మెన్ దస్తగిరి గౌడ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా పల్లకిలో ఊరేగించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మెరుగైన సాధనతోనే పతకాలు సాధించాలి

విశాలాంధ్ర - కర్నూలు : క్రీడాకారులు మెరుగైన సాధన చేసి పతకాలు రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ స్కేటింగ్ పోటీలలో పతకాలు సాధించ వచ్చని కర్నూలు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి జోసఫ్ లక్ష్మయ్య అభిప్రాయ పడ్డారు. మంగళ వారం రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను జోసెఫ్ లక్ష్మయ్య అభినందించారు. స్థానిక అవుట్డోర్ స్టేడియం నందు ఉన్న స్కేటింగ్ రింక్ నుంచి వీడుకోలు పలికారు. ఈ సందర్భంగా జోసెఫ్ లక్ష్మయ్య మాట్లాడుతూ ఈనెల 27 నుంచి 31 వరకు చిత్తూరు జిల్లా తిరుపతిలోని శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో జరగబోయే రాష్ట్రస్థాయి అండర్ 11,14,17,19, స్కేటింగ్ క్రీడాకారులు జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించి ఫలితాలతో పథకాలే లక్ష్యంగా తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఇన్లైన్ , క్వాడ్‌స్కేటింగ్‌లో రింక్ రేస్ , రోడ్ రేస్‌లలో పోటీ నిర్వహింస్తరని ఆయన తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల : మండలంలోని తిమ్మనాయునిపేట గ్రామానికి చెందిన బోయ నాలుగోవ మద్దిలేటి (51) ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్టు హెడ్ కానిస్టేబుల్ నరసింహులు మంగళవారం తెలిపారు. తాగుడు వ్యసనంతో మద్దిలేటి ఏపని చేయలేక తాగుడును మానలేక మనస్థాపానికి గురై క్షణిక ఆవేశంతో సోమవారం అర్ధరాత్రి చీరతో ఫ్యానుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మద్దిలేటి కుమారుడు మధు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శిగా ధర్మవరం

విశాలాంధ్ర - డోన్ : టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా ధర్మవరం సుబ్బారెడ్డిని టీడీపీ ప్రకటించింది. ఈ మేరకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు మంగళ వారం రాష్ట్రంలో పలువురికి పదవులు, జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు అదేనుశారం ప్రకటించినట్లు నియమాక పత్రం లో పేర్కొన్నారు.

4న శ్రీ మారెమ్మ దేవత విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర-తుగ్గలి: మండల పరిధిలోని రోల్లపాడు తాండా గ్రామంలో ఏప్రిల్ 4న శ్రీ మారెమ్మ దేవత,గ్రామశిల మరియు నాగశిల శిఖర ప్రతిష్ట మహెూత్సవ వేడుకలను గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు కడమకుంట్ల గ్రామ వైసీపీ నాయకులు అమర్నాథ్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజుల పాటు నిర్వహించే శ్రీ మారెమ్మ దేవత విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమాన్ని బ్రహ్మశ్రీ బెల్దోణ స్వామి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా ప్రతిష్ట మహెూత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 2న మహాగణపతి పూజ, గోపూజ,నవగ్రహ పూజ, పంచామృత సహిత ఏకవార రుద్రాభిషేకము, దీక్షా హెూమములను నిర్వహిస్తారని ఏప్రిల్ 3న నవ చండీ పారాయణం,విగ్రహాల గ్రామోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. చివరి రోజైనా ఏప్రిల్ 4న యంత్ర,విగ్రహ మరియు కలశ,ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని బ్రహ్మశ్రీ బెల్దోణ స్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. 4వ తేదీన నిర్వహించే మారెమ్మ దేవత ప్రతిష్ట కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీదేవి హాజరవుతారని ఆయన తెలియజేశారు.ప్రతిష్టా కార్యక్రమానికి విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం నాలుగవ తేదీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వైసిపి నాయకులు అమర్నాథ్ రెడ్డి తెలియజేశారు.

టీడీపీ జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబి వైసీపీలో చేరిక

విశాలాంధ్ర - నంద్యాల: టీడీపీ జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబీ, ఫరూక్, సీఎం బాష, అన్వర్ లు మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి సమక్షంలో 24వ వార్డు వైఎస్సార్సీపీ ఇంచార్జి షేక్ రహంతుల్లా, సీనియర్ అడ్వకేట్ శ్రీనివాసులు, వైసీపీ నాయకులు మునయ్య, రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి ప్రసాద్ ఆద్వర్యంలో టీడీపీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. వీరందరిని మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదర స్వాగతం పలికారు. పార్టీ భలోపేతానికి, విజయానికి కృషిచేయాలని కోరారు. అలాగే 12వ వార్డుకు చెందిన టీడీపీ కార్యకర్తలు, అభిమానులు మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు సలాముల్లా, వార్డు ఇంచార్జి గోపాల్ రెడ్డి ఆద్వర్యంలో మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్సీపీలోకి చేరడం జరిగింది. వీరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించడం జరిగింది. పార్టీ భలో పేతానికి, విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ పాలన, అభివృద్ధికి ఆకర్షితులైన వారు పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో సీఎంగా జగన్ మోహన్ రెడ్డిని, ఎమ్మెల్యేగా శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డిని, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డి విజయానికి శక్తిపంచనలేకుండా కృషిచేయాలని కోరారు.

బంగారు లింగమయ్య స్వామి దేవర మహెూత్సవం

విశాలాంధ్ర -గోనెగండ్ల: మండల పరిధిలోని వీరంపల్లి గ్రామంలో వెలసిన శ్రీ బంగారు లింగమయ్యస్వామి దేవర మహెూత్సవంసందర్భంగాగ్రామంలో యువకులు, పిల్లలు, మహిళలు, పెద్దలు, ప్రజలు, భక్తులు , అందరూ కలిసి గ్రామంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది.దేవర మహెూత్సవం కు ప్రముఖులు కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త,కూడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, ఎమ్మిగనూరు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త, ఎమ్మెల్యే అభ్యర్థి బుట్ట రేణుక , వైసీపీ జిల్లా నాయకులు అలువాల ప్రమోద్ కుమార్ రెడ్డి,బుట్ట నీలకంఠ, బుట్ట ప్రతుల్, మాజీ కో ఆప్షన్ సభ్యులు టీ కే బందేనావాజ్, వైసీపీ మండల కన్వీనర్ దొరబాబు నాయుడు, గ్రామ సర్పంచ్ సుంకన్న, కృష్ణారెడ్డి, శ్రీ రామ్ రెడ్డి,జయన్న ,గ్రామ పెద్దలు , బంగారు లింగమయ్య స్వామికి పూలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పెద్దబోధనం వాసులు వైసీపీలో చేరిక

విశాలాంధ్ర-చాగలమర్రి : మండలంలోని పెద్దబోధనం గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన అశోక్, నరసింహులు, ఎర్రన్న, ఓబులేష్, నాగయ్య, పాములేటి, బాల య్య, మద్దిలేటితోపాటు మరో 60 కుటుంబాలు నియోజకవర్గ వైసిపి నాయకులు భూమా కిషోర్ రెడ్డి సమక్షంలో టీడీపీని వీడి వైసీపీలోకి చేరాయి.వీరికి నియోజక వర్గ వైసీపీ నాయకులు భూమా కిషోర్ రెడ్డి మంగళవారం పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.టీడీపీ విధి, విధానాలు నచ్చక వైసీపీలో చేరినట్లు వారు తెలిపారు. కార్య క్రమంలో వైసీపీ నాయకులు చిన్న నాయుడు, భూమా వీర భద్రారెడ్డి, మహేశ్వరరెడ్డి, రామనాథరెడ్డి, భూపాల్‌రెడ్డి, లక్ష్మీనారాయ ణ, రాంపల్లె సుబ్బరాయుడు, వలి, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు వేశారు.. బస్సు మరిచారు

విశాలాంధ్ర - హెూళగుంద : మండలంలోని చిన్న హ్యాట పంచాయితీకి మజరా గ్రామమైన పెద్ద హేట కు అధికారులు కొత్త రోడ్డు వేశారే తప్ప బస్సు నడపడం మరిచారని ప్రజలు ఆరోపించారు .భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించి 76 ఏళ్ళు పూర్తి చేసుకుని ఘనంగా అమృత మహెూత్సవాలు జరుపుకున్నప్పటికీ ఎర్ర బస్సు ఎరగలేదని యువకులు రాజయ్య స్వామి, మల్లికార్జున, కురువ మల్లయ్య, సోమన్న గౌడ్ అన్నారు .రోడ్డు సౌకర్యం ఏర్పడడం వల్ల ద్విచక్ర వాహనాల ద్వారా రాకపోకలు చేస్తున్నామని గ్రామానికి బస్సు లేకపోవడంతో విద్యార్థులు రెండు కిలోమీటర్ దూరం వరకు కాలినడకన బీజీహళ్లి లేక సమత గిరికి వెళ్లిహెూలగుంద జడ్పీ హైస్కూల్లోచదువుకుంటున్నారని ప్రజలు తెలిపారు. రోజు వ్యక్తిగత, ఆర్థిక, వ్యవసాయం ఇతర పనుల కోసం తాము బొమ్మ గుండనహళ్లి, సమ్మత గిరి వద్దకు వెళ్లిహెూలగుంద, ఆలూరు, ఆదోని, కర్నూల్ పట్టణ ప్రాంతాలకు ప్రయాణిస్తున్నామని ప్రజలు స్పష్టం చేశారు.కోట్లాది రూపాయలు ఖర్చు చేసి రోడ్డు వేసినప్పటికీ ఎర్ర బస్సు ముఖం చూడలేదని మహిళలు వాపోయారు గ్రామానికి బస్సు నడిపితే రాకపోకలకు ఎంతో అనుకూలంగా ఉంటుందని ఆదోని డిపో మేనేజర్ చర్యలు తీసుకుని గ్రామానికి కొత్త బస్సు సర్వీసు నడపాలని గ్రామ సర్పంచ్ డిఎస్ హే సానుల్లా విజ్ఞప్తి చేశారు. బస్సు సర్వీసు గ్రామానికి అందితే విద్యార్థుల కష్టాలు తీరుతాయని అలాగే విద్యార్థులు వేలకు సక్రమంగా పాఠశాలకు హాజరై విద్యాభివృద్ధిలో రాణిస్తారని అన్నారు.

ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ అరెస్టు దుర్మార్గం

విశాలాంధ్ర - చిప్పగిరి: ఇండియా కూటమి నేత ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ను అరెస్టు చేయడం దుర్మార్గమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఆలూరి నియోజకవర్గ ఇన్చార్జి చిప్పగిరి లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన చిప్పగిరి లోనే ఆయన స్వగృహం నందు పాత్రికేయుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లోక్ సభ ఎన్నికల్లో ఓటమి భయంతోనే ఇండియా కూటమి నేత ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ను అరెస్టు చేయించడం జరిగిందన్నారు. ముఖ్యముగా కాంగ్రెస్ పార్టీ బ్యాంకు ఖాతాలను కూడా స్తంభింప చేసి ఆర్థికంగా కాంగ్రెస్ పార్టీని బలహీనపరిచేందుకు కుట్రలు చేస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్తుచిత్తుగా ఓడిపోతామనే భయంతో రాజ్యాంగబద్ధంగా ఇండియా కూటమిని ఎదుర్కోలేక ఏకంగా ముఖ్యమంత్రి అరెస్టు చేస్తూ ఇండియా కూటమి నేతలపై ఈ డి , సి బి ఐ, సిబిఐ, దర్యాప్తు సంస్థలను ప్రయోగిస్తుందని మండిపడ్డారు. ఈ రాజ్యాంగ విధిద్ధ చర్యలకు వ్యతిరేకంగా ఇండియా వేదిక ఐక్యంగా నిలుస్తుందని రాహుల్ గాంధీ నాయకత్వంలో ఇండియా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేగల హాలు మంజునాథ్, యూత్ నాయకులు చిప్పగిరి వినోద్ కుమార్, సీనియర్ నాయకులు కరెంటు గోవిందు, ప్రధాన కార్యదర్శి నగర డోన శ్రీరాములు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కాజీపురం రాంబాబు, స్వామి దాస్, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పార్టీకి తిమోతి రాజీనామా- బుడ్డా సమక్షంలో పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం

విశాలాంధ్ర -ఆత్మకూరు టౌన్: మాజీ వార్డు కౌన్సిలర్ ప్రస్తుత వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉంటున్న తిమోతి ఆ పార్టీకి రాజీనామా చేసి శ్రీశైలం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరెందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. మంగళవారం వేల్పనూరు గ్రామంలో మాజీ ఎమ్మెల్యే బుడ్డాకు పూల పుష్పం ఇచ్చి గౌరవప్రదంగా పార్టీ విషయాలు చర్చించుకున్నారు రెండు రోజులలో తెలుగుదేశం పార్టీలో చేరికలు కొనసాగించేందుకు తిమోతి అనుచర వర్గాన్ని సిద్ధం చేసుకుంటున్నట్లు తిమోతి తెలిపారు. శ్రీశైలం నియోజకవర్గం లో ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి గెలుపు కోసం పనిచేసిన నాకు పార్టీలో ఎలాంటి గుర్తింపు ఇవ్వలేదు గత పది సంవత్సరాల నుంచి వెన్నంటిగా నడిచిన నాకు రాజకీయ భవిష్యత్తు లేకుండా చేశాడని విమర్శించారు. దళితులను నమ్మించి మోసం చేసిన ఘనత ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి కే దక్కిందన్నారు. టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించుకునేందుకు తెలుగుదేశం పార్టీలో ప్రచారం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని వివరించారు.

బడుగులకు సమన్యాయం చంద్రబాబుతోనే సాధ్యం

విశాలాంధ్ర-వెల్దుర్తి : తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడితోనే రాష్ట్రంలోని బడుగు వర్గాల వారికి సమన్యాయం సాధ్య పడుతుందని పత్తికొండ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కే.ఈ. శ్యాంబాబు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని చెరుకులపాడు గ్రామానికి చెందిన 12 కుటుంబాలు మండల కేంద్రమైన టిడిపి కార్యాలయంలో కేఈ. శ్యాంబాబు సమక్షంలోతెలుగుదేశం పార్టీలో చేరారు. వారిని టిడిపి కండువాలు కప్పికేఈ. శ్యాంబాబు పార్టీలోకి ఆహ్వానించారు.మండల పరిధిలోని చెర్లకొత్తూరు, ఎల్.కొట్టాల, ఎస్.పెరేముల, రామళ్ళకోట గ్రామాల్లో కర్నూలు ఎంపీ అభ్యర్థి నాగరాజు, కే ఈ.శ్యాం బాబులు ఎన్నికల ప్రచారం నిర్వహించి, తెలుగుదేశంవిడుదల చేసిన మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించితెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో పుల్లయ్య, మధు, మండల టిడిపి సీనియర్ నాయకులు ఎల్ఈ.జ్ఞానేశ్వర్ గౌడ్, బొమ్మిరెడ్డిపల్లె సుబ్బరాయుడు, మండల టిడిపిఅధ్యక్షుడు టి.బలరాంగౌడ్, యువ నాయకులు బొమ్మనరమాకాంత్ రెడ్డి, సూదే పల్లి జయరాముడు, అమర్నాథ్ గౌడ్‌లు పాల్గొన్నారు.

రైతులను ప్రోత్సహించేందుకే "లక్కీడ్రా"బహుమతులు

విశాలాంధ్ర- జిల్లా పరిషత్తు : రైతులను ప్రోత్సహించేందుకే "లక్కీ డ్రా"బహుమతులు అందజేస్తున్నట్లు కంపెనీ సీనియర్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ పి.భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు.గ్రోమోర్ బ్రాండ్ ఎరువులకు ప్రసిద్ధి చెందిన కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు సంబరాలు మంగళవారంతో సంబరాలు ముగిసాయి. గ్రోమోర్ రైతు సంబరాల్లో భాగంగా రైతులకు టీవీఎస్ మోపెడ్ బైక్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కంపెనీకి చెందిన గ్రేడ్‌లు గోమోర్ మరియు ఫారంపాస్‌లు కొనుగోలు చేసిన తర్వాత రైతులకు లక్కీ డ్రా ద్వారా బహుమతి ఇవ్వడానికి రూపకల్పన చేశారన్నారు. ఇందులో భాగంగా కర్నూల్ మార్కెట్ యార్డ్లో జరిగిన సమావేశంలో ఆరుగురు రైతులకు టీవీఎస్ బైక్ లను కంపెనీ సీనియర్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ పి.భాస్కర్ రెడ్డి అందించారు. ఈ సందర్భంగా కంపెనీ సీనియర్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ నాణ్యమైన వ్యవసాయ ఇన్ పుట్లు, పంట సలహాలు,ఇతర సేవలను అందించడం ద్వారా రైతాంగానికి సేవ చేయగలుగుతున్నందుకు గర్వపడుతున్నామని అన్నారు. రైతులను ప్రోత్సహించేందుకే లక్కీ డ్రా బహుమతులను అందిస్తున్నామని తెలిపారు.ఈ స్కీం ద్వారా రెండు తెలుగు రాష్ట్రాలలో కలిపి వెండి కాయిన్స్ 1600,మోపెడ్స్ 72,బుల్లెట్ బైక్లు 16 మరియు ట్రాక్టర్స్ 2 రైతు సోదరులకు అందచేయడం జరిగినది. ఉమ్మడి కుర్నూల్ జిల్లాలో ఈ స్కీమ్ ద్వారా రైతు సోదరులకు 6 మోపెడ్లు,100 యాభై గ్రాముల వెండి నాణెములు అందజేశారు.